మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే

మాట్లాడుతున్న హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

- సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి
- హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్

సైదాపూర్, నవంబర్ 13: రానున్న ఎన్నికల్లో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఎలబోతారం, సైదాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ నాయకత్వంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. గతంలో గ్రామాలు ఎలా ఉన్నాయో ఇప్పుడెలా ఉన్నాయో చూస్తేనే తెలుస్తుందన్నారు. నిరంతరం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పాలన చేస్తున్నదని, ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించి ప్రభుత్వాన్ని బలపరుచాలని కోరారు. రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి పాటుపడాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు కొండ గణేశ్, సర్పంచులు చంద శ్రీనివాస్, మ్యాకల శిరీషాముకుందరెడ్డి, గౌడ సంఘం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు పూసాల అశోక్, కొయ్యడ రాజేందర్, నాయకులు కనుకుంట్ల విజయ్‌కుమార్, కూతురు విద్వాన్‌రెడ్డి, శ్రీనివాస్, అనగోని వీరన్నగౌడ్, పోలు ప్రవీణ్‌కుమార్, పెసరు కుమారస్వామి, తాటిపల్లి జితేందర్‌రెడ్డి, పొడిశెట్టి కొమురయ్య, భూపెల్లి రవీందర్, మహేశ్, సురేశ్, నిఖిల్, లక్ష్మయ్య, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశాలు

సైదాపూర్, నవంబర్ 13: మండలంలోని ఆకునూర్, ఘనపూర్, రాయికల్ తండా, రాయికల్, పెర్కపల్లి, సర్వాయిపేట గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ బూత్ కమిటీ, సమన్వయ కమిటీ సమావేశాలకు యూత్ రాష్ట్ర నాయకుడు వొడితల ఇంద్రనీల్‌బాబు హాజరవుతారని పార్టీ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

సైదాపూర్: వెన్కేపల్లిలో ప్రచారంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్

సైదాపూర్, నవంబర్13: మండలకేంద్రంలోని వెన్కేపల్లి, అమ్మనగుర్తి, గుండ్లపల్లి, రాయికల్‌తండాతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కారుగుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కొండ గణేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, ప్యాక్స్‌డైరెక్టర్ మునిపాల రవీందర్, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ విభాగం మండలాధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్, నాయకులు కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, బర్మావత్ శంకర్‌నాయక్, ఈదులకంటి సంపత్, గడ్డం శేఖర్, భిక్షపతి, రాజు, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

చిగురుమామిడి, నవంబర్ 13: మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో కన్నం వజ్రవ్వ అనారోగ్యంతో మృతిచెందగా, సోమవారం ఆమె దహన సంస్కారాలకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటారు. ఈ మేరకు ఆయన సమకూర్చిన మొత్తాన్ని బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నాయకులు అందజేసి, పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బుర్ర తిరుపతి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మారేళ్ల కొమురయ్య, పోచయ్య, రమేశ్, ముత్తయ్య, నాగయ్య, నాగరాజు తదితరులున్నారు.

వాడవాడలా విస్తృత ప్రచారం

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 13 : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ గెలుపుకోసం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 2,7,9,11,20 వార్డుల్లో సోమవారం కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి, సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఓటర్లనుకోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవి, వాల సుప్రజ, మాజీ కౌన్సిలర్ నమిలికొండ రాజయ్య, పచ్చిమట్ల ప్రతిభ, బీఆర్ఎస్ నాయకులు బండి పుష్ప, ముప్పిడి రాజిరెడ్డి, బోజు రవీందర్, మిల్కూరి రవీందర్, దొంతరబోయిన శ్రీనివాస్, మేకల వికాస్ యాదవ్, భూపతి రెడ్డి, మేకల ఓదెయ్య, రాజయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

అక్కన్నపేట, నవంబర్ 13: మండలంలోని జనగామ, చౌటపల్లి, పెద్దతండాలో టీ సెర్ఫ్ (ఐకేపీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం టీసెర్ఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ విద్యాసాగర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల్లోని రైతులతో మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఏపీఎం శ్రీనివాస్, డీజీఎం ప్రసాద్, వీవోఏలు అనిత, కౌసల్య, రేణుక, రాజు ఉన్నారు.

'సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం'

చిగురుమామిడి సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 13: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు పేసరి రాజేశం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి చొప్పరి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పెండ్యాల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో ముదిరాజులకు చేయూతనందిస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కూనచ్చుల మహేందర్, యూత్ అధ్యక్షుడు జక్కుల బాబు, సర్పంచులు జక్కుల రవి, సన్నీల్ల వెంకటేశం, సుందరగిరి ఆలయ చైర్మన్ గందె సంపత్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు అనుమాండ్ల సత్యనారాయణ, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, మాజీ ఎంపీటీసీ నరసయ్య, మండల ఉపాధ్యక్షుడు బరిగేల సదానందం, చెరుకు సంజీవ్, బాలయ్య, రాజమల్లు, పిల్లి వేణు, శ్రీనివాస్, నర్సయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో 150 మంది చేరిక

హుస్నాబాద్ లో ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువా కప్పుకుంటున్న సిపిఐ, కాంగ్రెస్, కుల సంఘాల నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 13: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, సీపీఐ నాయకులతోపాటు ఎస్సీ, ముదిరాజ్, రజక సంఘం నాయకులు 150 మంది హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ సమక్షంలో సోమవారం రాత్రి హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గాగిరెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ గ్రామ మాజీ అధ్యక్షుడు కల్వల చంద్రారెడ్డి, జెల్ల దేవయ్య, శ్రీనివాస్, స్వామి, మాల సంఘానికి చెందిన 50 కుటుంబాలతోపాటు బొమ్మనపల్లికి చెందిన ఎస్సీ కాలనీ యూత్ నాయకులు కొంకట రవి, మిట్టపల్లి సురేందర్, మాతంగి రవి, ప్రదీప్, శివ, రేకొండ ముదిరాజ్ యూత్ నాయకులు జినుకల హరీశ్, తీగెల సారయ్య, కొలిపాక మహేందర్, తీగేల రమేష్, పాండవుల శ్రీనివాస్, విలాసాగరం నరేష్, కన్నయ్య, రజక సంఘం నాయకులు వార్డు సభ్యులు దుడ్డె ల సదయ్య, దుడ్డేల అనిల్, చెంచల భూమేష్, నాంపల్లి శ్రీధర్, దుడ్డెల రాజు, సోమరపు పురుషోత్తం బీఆర్ఎస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి కొమురయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణా రెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, ఉపసర్పంచ్ మల్లికార్జున్‌రెడ్డి, కృష్ణమాచారి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కారు గుర్తుకు ఓటేసి సతీశ్‌కుమార్‌ను గెలిపించండి'

పెద్దమ్మ పల్లెలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 13: కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్‌ను గెలిపించాలని సోమవారం నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. చిగురుమామిడిలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్, మండల శాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల నాయకులు పెనుకుల తిరుపతి, బెజ్జంకి లక్ష్మణ్, సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, ముక్కేర సది ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. రేకొండలో గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్ పిట్టల రజిత, ఎంపీటీసీ కొత్తూరు సంధ్య, చాడ వేణుమాధవ్, గడ్డం అనిల్, నల్ల రాజేందర్ రెడ్డి, దొడ్ల విజయ సిద్ధిభాగ్య గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. లంబాడి పల్లెలో గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన ఎల్లయ్య, మండల నాయకులు రాజేశ్వర్ రెడ్డి, నాగేలి రాజిరెడ్డి, బండారిపల్లి రమేశ్, ఓబులాపూర్‌లో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండ్ర నారాయణ, జిల్లా నాయకుడు సాంబారి కొమురయ్య, సర్పంచ్ బోయిని శ్రీనివాస్, ఉల్లి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం చేశారు. సుందరగిరిలో గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము కొమురయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, రామోజు కృష్ణమాచారి, గందె సంపత్, తాళ్లపల్లి సంపత్ ఓటర్లను కలిసి కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. రామంచలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు బోయినీ మనోజ్, యువజన విభాగం అధ్యక్షుడు తాటికొండ సందీప్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి బొడ్ల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గిట్ల తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల్లో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.